విద్యుత్‌షాక్‌తో యువకుడి మృతి

బెల్లంపల్లిరూరల్, ఏప్రిల్ 24: బెల్లంపల్లి మండలంలోని తాళ్లగురిజాలలో మంగళవారం అర్ధరాత్రి విద్యుత్‌షాక్‌తో బొమ్మగోని అనిల్‌గౌడ్ (28) మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం మేరకు మంగళవారం రాత్రి ఇంట్లో కూలర్ ప్లగ్‌ను జంక్షన్ బాక్స్‌కు అమర్చుతుండగా విద్యుత్‌షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. రెండు రోజులుగా విద్యుత్ సరఫరాలో హై వోల్టేజీ సమస్య ఉందని చెప్పినా విద్యుత్ శాఖ సిబ్బంది, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని గ్రామస్తులు ఆరోపించారు. అనిల్‌గౌడ్ మంచిర్యాలలోని ఎల్ఐసీ కార్యాలయంలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నట్లు తల్లిదండ్రులు బొమ్మగోని తిరుపతిగౌడ్, తిరుపతమ్మ తెలిపారు. తాళ్లగురిజాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుడుంబా పట్టివేత

కన్నెపల్లి, ఏప్రిల్ 24 : కన్నెపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఐతేపల్లిలో ఓ ఇంట్లో బుధవారం తనిఖీ చేసి 8 లీటర్ల గుడుంబా పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ లచ్చన్న తెలిపారు. నిందితుడు దాసరి సాయికుమార్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

వైద్యకళాశాలకు మృతదేహం అప్పగింత

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 24: మంచిర్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలకు మృతదేహాన్ని అప్పగించారు. హాజీపూర్ మండలం వేంపల్లిలోని ఆకులగోదాం ప్రాంతానికి చెందిన చిలుముల లక్ష్మయ్య భార్య లక్ష్మి (70) అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. మంచిర్యాల లయన్స్ క్లబ్ సభ్యులు లక్ష్మయ్యను, వారి కుటుంబసభ్యులను ఒప్పించి మృతదేహాన్ని వైద్య కళాశాల విద్యార్థుల బోధన నిమిత్తం కళాశాలకు నిర్వాహకులకు అందజేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.సులేమాన్, ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ డా.హరీశ్ చంద్రారెడ్డి, ప్రొఫెసర్ జితేంద్ర, లయన్స్ క్లబ్ సభ్యులు కే.సుగుణాకర్ రెడ్డి, డేగ బాబు, వీ మధుసూదన్ రెడ్డి, కే.భాస్కర్ రెడ్డి, రాకేశ్ రెడ్డి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రభుత్వ విద్యార్థుల హవా

- పలువురికి స్టేట్ ర్యాంకులు
- అభినందించిన అధికారులు

సీవోఈలో సెకండియర్‌లో 96 శాతం ఉత్తీర్ణత

బెల్లంపల్లిరూరల్, ఏప్రిల్ 24: బెల్లంపల్లి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 74 మందికి 70 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు బుధవారం తెలిపారు. వీరిలో 59 మంది ఏ గ్రేడ్ సాధించారని తెలిపారు. ఎంపీసీ విభాగంలో సీహెచ్ సాయికుమార్,ఆర్ అంజి లు 470 మార్కులకు గానూ 465 మార్కులు సాధించినట్లు తెలిపారు. బైపీసీ విభాగంలో సీహెచ్ నంద కిశోర్ 440 కి 418 మార్కులతో 95 శాతం మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 65 మందికి 63 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. వీరిలో 57 మంది ఏ గ్రేడ్ సాధించినట్లు తెలిపారు. ఎంపీసీ విభాగంలో గొల్ల బలరాముడు , ఆకుతోట శివసాయిలు 1000కి 970, బైపీసీలో వై.నిఖిత 950 మార్కులు సాధించినట్లు తెలిపారు.

సింగరేణి అధికారి కూతురికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

శ్రీరాంపూర్, ఏప్రిల్ 26 : శ్రీరాంపూర్ కాలనీకి చెందిన గొల్లాల సంయుక్త ఎంఈసీ(కామర్స్)లో 1000 మార్కులకు గాను 988 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్‌లో ఐటీ విభాగం హెచ్‌ఓడీగా పనిచేస్తున్న జీ శ్రీనివాస్ కూతురు హైదరాబాద్ లక్ష్య కళాశాలలో చదువుతున్నది. సంయుక్తను శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి, డీవైజీఎం(పర్సనల్) అరవిందరావు అభినందించారు.

సోమగూడెం విద్యార్థినికి స్టేట్ థర్డ్ ర్యాంక్..

కాసిపేట, ఏప్రిల్ 24 : బెల్లంపల్లి మండలం సోమగూడెం భరత్ కాలనీకి చెందిన గుజ్జుల రాజు, రజిత దంపతుల కుమార్తె గుజ్జుల సిరికుందన బైపీసీ ప్రథమ సంవత్సరంలో 440 మార్కులకు 436 మార్కులు సాధించి స్టేట్‌లో మూడో ర్యాంక్ సాధించింది. సిరికుందన తండ్రి గుజ్జుల రాజు పోలీస్ శాఖలో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాసిపేట మోడల్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 92 శాతం, ప్రథమ సంవత్సరంలో 54 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ అందె నాగ మల్లయ్య తెలిపారు.

కాసిపేట విద్యార్థికి సాత్విక్‌కు స్టేట్ థర్డ్ ర్యాంక్

తాండూర్, ఏప్రిల్ 24 : తాండూర్ మండలం కాసిపేట గ్రామానికి చెందిన గొర్లపల్లి వెంకటేశ్ రాజ్యలక్ష్మి దంపతుల కుమారుడు గొర్లపల్లి సాత్విక్ బైపీసీ గ్రూప్‌లో 440 మార్కులకు గాను 436 మార్కులతో స్టేట్ 3వ ర్యాంక్ సాధించాడు. సాత్విక్‌ను అధికారులు, నాయకులు, గ్రామస్తులు అభినందించారు.

సత్తా చాటిన కేజీబీవీ విద్యార్థులు

సంయుక్త (ఎంఈసీలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్)

గొర్లపల్లి సాత్విక్, (బైపీసీలో స్టేట్ థర్డ్ ర్యాంక్)

మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల కళాశాల విద్యార్థిని మమత ఎంపీహెచ్ డబ్ల్యూ ద్వితీయ సంవత్సరంలో 979/1000 మార్కులతో జిల్లా టాపర్‌గా, స్టేట్‌లో మూడో స్థానంలో నిలిచింది. ఎంపీహెచ్ డబ్ల్యూలో పెరుగు ప్రీతి 468/500, ఇంటర్ మొదటి సంవత్సరంలో సీఈసీలో పీ బుజ్జి 436/500. సీఈసీలో లావణ్య 721/1000 మార్కులు సాధించారు. ఎంపీహెచ్ డబ్ల్యూ.ఇంటర్ మొదటి సంవత్సరంలో 27 మంది విద్యార్థినులకు గాను 26 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీహెచ్ డబ్ల్యూ.ఇంటర్ రెండవ సంవత్సరంలో 39 మంది విద్యార్థినులకు 37 మంది ఉత్తీర్ణత సాధించారు. సీఈసీ ఇంటర్ మొదటి సంవత్సరంలో 22 మంది విద్యార్థిలకు17 మంది ఉత్తీర్ణత సాధించారు. సీఈసీ ఇంటర్ రెండవ సంవత్సరంలో 18 మంది విద్యార్థినిలకు 14 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్‌వో సుమనచైతన్య తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయురాళ్ళు, తోటి విద్యార్థులు అభినందించారు.

కోటపల్లి మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

కోటపల్లి, ఏప్రిల్ 24 : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో కోటపల్లిలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బైపీసీ మొదటి సంవత్సరంలో పీ సౌమ్య 440 మార్కులకు గాను 435 మార్కులు సాదించగా, ఎంపీసీలో పడాల పూజిత 470 మార్కులకు గాను 430 మార్కులు సాదించింది. ద్వితీయ సంవత్సరంలో కోటపల్లికి చెందిన కాగితపు మంజు భార్గవి ఎంపీలో 1000 మార్కులకు గాను 971 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి తెలిపారు.

మందమర్రి మండలంలో..

మందమర్రి రూరల్, ఏప్రిల్ 24: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్ సెకండియర్ ఎంపీసీలో స్ఫూర్తిప్రియ 976/1000, స్నేహిత 966/1000, బైపీసీలో వైష్ణవి 977/1000, సీఈసీలో సంకీర్తన 945/1000, రమాదేవి 941/1000, మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో అనూష 462/470, బైపీసీలో వైశాలి 428/ 440. సీఈసీలో ప్రతిమాదేవి 457/500 మార్కులు సాధించారు. సెకండియర్‌లో 108 మందికి గాను 96 మంది, ఫస్టియర్లో 122 మందికి గాను 107 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి తెలిపారు.కస్తూర్బా పాఠశాలలో ఇంటర్ సెకండియర్లో ఎంపీహెచ్ డబ్ల్యూలో అక్షయ 961/1000, త్రినేత్ర 946/1000, ఫస్టియర్లో రాగసుధ 477/500, వైష్ణవి 474/500 మార్కులు సాధించారని స్పెషల్ ఆఫీసర్ సునీత తెలిపారు.

గ్రామీణ విద్యార్థుల ప్రతిభ

దండేపల్లి, ఏప్రిల్24: ఇంటర్ ఫలితాల్లో మండలంలోని లింగాపూర్ ఆదర్శ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు.ద్వితీయ సంవత్సరం చదువుతున్న బెన్‌హిన్ (ఎంపీసీ-952), మనస్విని (947-ఎంపీసీ), బైపీసీలో శ్రీహర్ష 905, శ్రీనిషా 901, వర్షిత 901, సీఈసీలో వెన్నెల 727, అభిసారిక 707 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 116మంది పరీక్షలు రాయగా 92 మంది పాసవ్వగా, 79 శాతం ఉత్తీర్ణత సాధించారు. దండేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సరం విద్యార్థి మణికంఠ(ఎంపీసీ-882), జగదీశ్(869) ప్రతిభ కనబర్చారు.

జైపూర్ గురుకులంలో 96.87 ఉత్తీర్ణత

జైపూర్, ఏప్రిల్ 24: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 77.6 శాతం, ద్వితీయ సంవత్సరంలో 96.87 ఉత్తీర్ణత సాధించారు. వొకేషనల్ ద్వితీయ సంవత్సరంలో జీ సిద్ధం విద్యార్థి 1000 మార్కులకు గాను 979 మార్కులు సాధించాడు. రాఘవేంద్ర 979 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ బాలభాస్కర్ తెలిపారు.

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో..

తిర్యాణి, ఏప్రిల్ 24: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 121 మందికి 94 మంది ఉత్తీర్ణత సాధించారు. గున్నాల పూజిత (బైపీసీ)436, సిరిపురం సృతిక్ (ఎంపీసీ)425, కూన హర్షిత (బైపీసీ)413, ఉత్తమ మార్కులు సాదించి కళాశాల టాపర్లుగా నిలిచారు. సెకండియర్‌లో మొత్తం 87 మంది విద్యార్థుకు 82 మంది ఉత్తీర్ణత సాదించారు. సీహెచ్ సిద్ధార్థ (ఎంపీసీ)947, ఈ వణ్య(బైపీసీ)931, సీహెచ్ అంజలి(బైపీసీ)923 ఉత్తమ మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్వల లక్ష్మణ్ రావు తెలిపారు.

సత్తా చాటిన కేజీబీవీ విద్యార్థులు

కెరమెరి, ఏప్రిల్ 24 : మండలంలోని కేజీబీవీ విద్యార్థులు ద్వితీయ, ప్రథమ సంవత్సర విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్‌లో మోహర్లే శ్రీలత, ఎంపీసీ(912/1000), బైపీసీలో మోహర్లే సరిత(898/1000) మార్కులు సాధించారు. ఫస్టియర్‌లో కోట్రంగే రుక్మాబాయి, బైపీసీ(409/470), బామ్నే రేణుక(403/470) మార్కులతో టాపర్‌లుగా నిలిచారు.


కాసిపేట : తల్లిదండ్రులతో సిరికుందన (స్టేట్ థర్డ్ ర్యాంక్)

గంగాపూర్ కేజీబీవీలో..

రెబ్బెన, ఏప్రిల్ 24: మండలంలోని గంగాపూర్ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఇంటర్ ఫలితాల్లో బైపీసీ మొదటిసంవత్సరంలో 40మంది విద్యార్థులకు 39 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా ఎంపీసీలో 24మందికి 21 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయినట్లు పేర్కొన్నారు. ఎంపీసీ సెకండ్ ఇయర్‌లో 14మందికి13మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా బైపీసీలో 43మందికి 43 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయినట్లు పేర్కొన్నారు.

ఇంటర్‌లో 85 శాతం ఉత్తీర్ణత

బెజ్జూర్, ఏప్రిల్ 24 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌లో విద్యార్థులు 85 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజయ్య బుధవారం తెలిపారు. ఫస్టియర్‌లో మొత్తం 131 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 93 మంది ఉత్తీర్ణులు కాగా 38 మంది ఫెయిల్ అయ్యారు. సెకండ్ ఇయర్‌లో 120 మందికి 105 మంది ఉత్తీర్ణులు కాగా 18 మంది ఫెయిల్ అయ్యి 85 శాతం ఉత్తీర్ణత సాధించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సత్తా

దహెగాం, ఏప్రిల్24 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండియర్‌లో పాలె అంజలి(బైపీసీ) 924 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అదేవిధంగా దబ్బిటి హరికృష్ణ(సీఈసీ)864 మార్కులు సాదించి రెండవ స్థానంలో నిలిచాడు. ఫస్టియర్‌లో భీమన్‌కార్(సీఈసీ)382, పాలె అంజలి(బైపీసీ)378 మార్కులు పాదించినట్లు ప్రిన్సిపాల్ అమరేందర్ తెలిపారు. స్థానిక కస్తూర్బా గురుకుల విద్యాలయంలో ఫస్టియర్‌లో 53 మందికి 44 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 31 మందికి 30 మంది ఉత్తీర్ణత సాధించగా, ఫస్టియర్‌లో ఏ. ఐశ్వర్య(బైపీసీ)408, దివ్యంజలి(ఎంపీసీ)423 మార్కులు సాధించారు. అదే విధంగా సెకండియర్‌లో బీ బింధు(బైపీసీ)908 , ఎన్ మాలిక(ఎంపీసీ)828 మార్కులు సాధించగా 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్వో రిజ్వాన తెలిపారు.

సింగరేణి

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

సైకిల్ ర్యాలీలో గని కార్మికులు, అధికారులు

మందమర్రి రూరల్,ఏప్రిల్ 24: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కేకే5 గని మేనేజర్ అల్లావుద్దీన్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం సింగరేణి అధికారులు, కార్మికులు సైకిల్ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో గని అసిస్టెంట్ మేనేజర్ జశ్వంత్ వెంటిలేషన్ ఆఫీసర్ బలరాం, ఇంజినీర్ శ్రీనివాస్, సర్వేయర్ మహేందర్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ గాండ్ల సంపత్, కార్మికులు పాల్గొన్నారు.

కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

శ్రీరాంపూర్, ఏప్రిల్ 24 : శ్రీరాంపూర్ ఎస్ఆర్పీ 1గనిలో పనిచేసి మృతి చెందిన నీలారపు రవీందర్ ట్రామర్ కార్మికుడి కుటుంబానికి సోషల్ సెక్యూరిటీ ఫండ్ కింద ఉద్యోగుల నుంచి జమచేసిన రూ.35 వేలను బుధవారం గనిపై మేనేజర్ విజయ్‌కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గని సీనియర్ పీవో రాజు, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, పిట్ కార్యదర్శ దాడి రాజయ్య, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి మారెపెల్లి బాబు, సహాయ కార్యదర్శి కామెర వేణు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో కార్మికుడికి గాయాలు

జైపూర్, ఏప్రిల్ 24: ఇందారంఖని 1ఏ గనిలో బుధవారం మొదటిషిఫ్టులో విద్యుత్ షాక్ తగిలి కార్మికుడు బొద్దుల తిరుపతికి మోచేతు, ముఖానికి గాయాలయ్యాయి. కార్మికుడిని అధికారులు ప్రైవేట్ దవాఖానకు తరలించి చికిత్స అందించారు. వెల్డింగ్ ప్లాంట్‌కు విద్యుత్ కనెక్షన్ ఇచ్చే క్రమంలో ప్రమాదం జరిగినట్లు కార్మికులు తెలిపారు. అధికారులను వివరణ కోసం ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

కుక్కల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు

బెజ్జూర్, ఏప్రిల్ 24 : మండలంలోని ఇందిర్‌గాం గ్రామానికి చెందిన సాయితేజ అనే బాలుడిపై బుధవారం కుక్కలు దాడి చేశాయి. ఉదయం ఇంటి ముందు పిల్లలతో ఆడుకుంటుండగా వీధి కుక్కలు సాయితేజపై దాడి చేయడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

26న బీఆర్ఎస్ బూత్ స్థాయి నాయకుల సమావేశం


సభాస్థలాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జైనూర్, ఏప్రిల్ 24 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 26న శుక్రవారం మండల కేంద్రంలో జై నూర్, సిర్పూర్ (యు), లింగాపూర్ నార్నూర్, గాదిగూడ, ఐదు మండలాలకు చెందిన బీఆర్ఎస్ బూత్ స్థాయి నాయకుల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యాదవ్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంతియాజ్‌లాలా తెలిపారు. ఈ సభలోఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ , ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై నూర్ వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్ యాదవ్, సహకార సంఘం చైర్మన్ కొడప హన్ను పటేల్, సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు మడవి భీంరావ్, పంగిడి మాజీ సర్పంచ్‌లు మెస్రం పార్వతీ లక్ష్మణ్ , ఆత్రం జాలింషా, నాయకులు జన్నవార్ పవన్ కుమార్, లచ్చు కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం తగదు

కెరమెరి, ఏప్రిల్ 24 : గ్రామాలో పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం తగదని ఆసిఫాబాద్ డీఎల్‌పీవో ఉమర్ హుస్సేన్ అన్నారు. బుధవారం కరమెరి మండలంలోని గోయగాం, ఝరి, మోడీ గ్రామాల్లో సందర్శించి పారిశుధ్యం, తాగు నీటి ఎద్దడిపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటూ గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలని తెలిపారు. గ్రామాలో, రోడ్డు పక్కన చెత్తా చెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. ఇక్కడ ఎంపీవో మహ్మద్ అమ్జద్, ప్రత్యేక అధికారి ఆడే ప్రకాశ్, కార్యదర్శులు వాజీద్, ధర్మయ్య పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రతిభ కళాశాల ప్రభంజనం


తేజస్విని


అశ్వీత


రాంకౌశిక్

నస్పూర్, ఏప్రిల్ 24 : ఇంటర్ ఫలితాల్లో మంచిర్యాలలోని ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ముల్కా తేజస్విని 988 మార్కులు, కొమ్మ అశ్వీత 977, శ్రీరాంకౌశిక్ 976, కావ్య 974 మార్కులు సాధించారు. అలాగే బైపీసీలో అభిరాం 968, సీఈసీలో శరణ్య 950 మార్కులు సాధించినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో సనయ వాక్యూర్ 466, రిత్విక 464, హర్షవర్దన్ 460 మార్కులు, బైపీసీలో సంకీర్తన్ 432 మార్కులు, సీఈసీలో మాధవ్‌వర్దన్ 459 మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ మహేందర్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

మిమ్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

లిఖిత

అక్షిత

లోహిత


అరవింద


ప్రత్యూష


ఇర్షాద్ జియాబాను


అతియా థుల్ హాది

మిమ్స్ కళాశాల విద్యార్థులు మొదటి సంవత్సరం ఎంపీసీలో శృతి 470కి 466, జశ్వంత్ 466, సమన్విత 465, బీఐపీసీలో సుధాకర్ 440కి 436, వెన్నెల 435, షహేద 432, సీఈసీలో సాక్షి 500లకు 480, స్పందన, 478 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో లిఖిత 1000కి 990, అక్షిత 988, లోహిత 985, అరవింద 984, బైపీసీలో సాయి ప్రత్యూష 979, ఇర్షద్‌జియాభాను 979, అతియాతుల్‌హాడి 975. సీఈసీలో సుమేయ మహిర్ 942 మార్కులు సాధించారు. వీరిని కరెస్పాండెంట్ శ్రీనివాసరాజు, ప్రిన్సిపాల్ శైలజ, డైరెక్టర్లు ఉపేందర్‌రెడ్డి, శ్రీధర్‌రావు, విజయ్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★సాయిచంద్ర మోటార్స్ హీరో షోరూం నిర్మల్‌లో పనిచేయుటకు సేల్స్& సర్వీస్ సూపర్‌వైజర్స్ కావలెను. కనీసం 1 సం||అనుభవం కలిగి సిస్టమ్ నాలెడ్జ్ ఉండాలి. సంప్ర|| సెల్: 6309840030, 6281639325
NTZ-324854
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831-All

CHANGE OF NAME
I,POTHANNAGARI SHEKAR (Old name) Resident of Plot No:303, Rose wood Enclave Gollapet Cross Road,Nirmal,Dist:Nirmal 504106, T.S. Hereby Declare That, I Have Changed My Name as POTHANNAGARI SHEKAR RAO (New name)

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


తాండూర్ : వినతిపత్రం అందజేస్తున్న ఆటో యూనియన్ నాయకులు

తాండూర్, ఏప్రిల్ 24 : రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జేఏసీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బుధవారం ఆటో యూనియన్ ఫైమ్యాన్ కమిటీ సభ్యుడు చాంద్ పాషా, తాండూర్ మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు మొహమ్మద్ హబీబ్ పాషా ఆధ్వర్యంలో తాండూర్ మండల ఆటో ఓనర్స్, డ్రైవర్స్ యూనియన్ నాయకులు, సభ్యులు తాండూర్ తహసీల్ కార్యాలయంలో గిర్ధావార్ అంజన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మహాలక్ష్మి పథకంతో కుటుంబ పోషణ పెను భారంగా మారిందని, ఇప్పటికే 40 మందికి పైన ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని, వారి కుటుంబాలకు రూ.25 లక్షలు అందించాలన్నారు. ఆటో డ్రైవర్లకు ఉపాధి కల్పించాలని, లేదా ఆర్థిక సాయం అందించాలని కోరారు.

కన్నెపల్లి, ఏప్రిల్ 24 : ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కన్నెపల్లి మండల ఆటో యూనియన్ నాయకులు సత్యనారాయణ, సతీశ్, రఘు, ఆటో డ్రైవర్లు ఆర్ఐ కిషన్‌రావుకు వినతి పత్రం అందించారు.

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 24: మహాలక్ష్మి పథకంతో రోడ్డున పడ్డ ఆటోడ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో యూనియన్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఆటో యూనియన్ జేఏసీ పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి చెల్ల విక్రమ్, మంచిర్యాల జిల్లా 5మెన్ కమిటీ సభ్యులు ఆవుల సుధాకర్ ఆధ్వర్యంలో నస్పూర్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటోడ్రైవర్లు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

వేమనపల్లి, ఏప్రిల్ 24 : రోడ్డు ప్రమాదంలో గాయపడిన జాజులపేటకు చెందిన రౌతు అంకయ్య (40) మంగళవారం రాత్రి మృతిచెందినట్లు ఎస్ఐ శ్యామ్‌పటేల్ తెలిపారు. సోమవారం జాజుల పేట నుంచి పని నిమిత్తం చెన్నూర్‌కు బైక్‌పై కూతురితో వెళ్లి తిరిగి వస్తుండగా దస్నాపూర్ వద్ద బతుకమ్మ వంతెన డివైడర్‌కు అదుపు తప్పి ఢీ కొట్టాడు. అంకయ్యకు తీవ్ర గాయాలు కాగా కూతురికి స్వల్ప గాయాలయ్యాయి. మంచిర్యాల దవాఖానలో తరలించగా మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంగా చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి మామయ్య అర్జయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఐదుగురు కూతుళ్లున్నారు.

బావిలో పడి యువకుడి మృతి

లింగాపూర్, ఏప్రిల్ 24 : మండలంలోని మామిడిపల్లి పరిధిలోని వంజారిగూడ గ్రామానికి చెందిన ముండే బాలాజీ(28)బుధవారం మతిస్థిమిత లేక బావిలో పడి మృతి చెందినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కాసిపేట 108 అంబులెన్స్ సిబ్బందికి రాష్ట్ర స్థాయి అవార్డు


అవార్డులు అందుకుంటున్న ఈఎన్‌టీ,పైలెట్

కాసిపేట, ఏప్రిల్ 24 : ఉత్తమ సేవలకు గాను కాసిపేట 108 అంబులెన్స్ ఈఎన్‌టీ ఆత్మారావు, పైలెట్ రాజిరెడ్డికి రాష్ట్ర స్థాయి అవార్డు దక్కింది. హైదరాబాద్‌లో నిర్వహించిన 108 ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ జీవీకే సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కాసిపేట 108 ఈఎన్టీ ఆత్మారావు, పైలెట్ రాజిరెడ్డిలకు 108 స్టేట్ లెవల్ సేవియర్ అవార్డు అందించారు. సంస్థ సీఈవో ఎంఏ ఖలీద్, డైరెక్టర్ వెంకటేశం, మేనేజర్ సామ్రాట్ చేతుల మీదుగా అవార్డులను స్వీకరించారు.

దండేపల్లి ఎస్ఐగా భూమేశ్

దండేపల్లి, ఏప్రిల్24: దండేపల్లి ఎస్ఐగా ఎల్.భూమేశ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రామగుండం కమిషనరేట్ అటాచ్డ్‌గా ఉన్న ఇతను బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన స్వరూప్‌రాజ్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. ఎస్ఐకి స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

నీటిని వృథా చేయకండి

మంచిర్యాలటౌన్, ఏప్రిల్ 24: మంచిర్యాల పట్టణంలో మున్సిపాలిటీ సరఫరా చేస్తున్న తాగునీటిని వృథాచేయవద్దని, పొదుపుగా వాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఏ మారుతీ ప్రసాద్ తెలిపారు.

తాగునీటి ఎద్దడి నివారించాలి

సిర్పూర్(టీ), ఏప్రిల్ 24 : మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో నీటి ఎద్దడిపై సమీక్షించారు. ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో కృష్ణమూర్తి పాల్గొన్నారు.

నిషేధిత మత్తు పదార్థాల రవాణాను అరికట్టాలి

నస్పూర్, ఏప్రిల్ 24 : నిషేధి మత్తు పదార్థాల రవాణాను అరికట్టాలని మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో డీసీపీ అశోక్‌కుమార్, ఆర్డీవోలు రాము లు, హరికృష్ణ, అబ్కారీ, మద్యపాన నిషేధ పర్యవేక్షకుడు నందగోపాల్, డీఐఈవో శైలజ, డీఈవో యాదయ్య, జిల్లా సంక్షేమాధికారి చిన్నయ్య, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ చందనతో కలిసి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిషేధించబడిన మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై నిఘా ఏర్పాటు చేయాలని, ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పట్వర్ధన్, అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ శాతం పెంచేందుకు కృషి..

లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ శాతాన్ని పెంచేందుకు జిల్లా వ్యాప్తంగా స్వీప్ యాక్టివిటీస్‌లో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ తెలిపారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మోతిలాల్‌తో కలిసి మీడియా ప్రతినిధులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల సెగ్మెంట్లలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా బూత్‌స్థాయి అధికారులు, సూపర్ వైజర్లను నియమించినట్లు తెలిపారు.

ఎండలపై జాగ్రత్తగా ఉండాలి

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 24: వేసవిలో ఎండలపై ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని మంచిర్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుబ్బారాయుడు సూచించారు. బుధవారం నస్పూర్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఆయన సందర్శించి పలు సచనలు చేశారు. వడదెబ్బ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ సమత, ఏఏఎం వైద్యులు వంశీ, స్నేహిత, రుబియా, నిఖిత, ప్రియాంక, దీపిక, ప్రవళిక, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

భీమయ్య వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి


నివాళులర్పిస్తున్న ఆదివాసీ గిరిజన నాయకులు

కాసిపేట, ఏప్రిల్ 24 : గిరిజన పోరాట ప్రతిమ చూపి పోలీస్ కాల్పుల్లో మృతి చెందిన చేనేని భీమయ్య వర్ధంతిని సాంప్రదాయ పద్ధతిలో అధికారికంగా ప్రభుత్వమే నిర్వహించాలని ఆదివాసీ గిరిజన నేతలు డిమాండ్ చేశారు. గురువారం కాసిపేట మండలంలోని మద్దిమాడ గ్రామంలో చేనేని భీమయ్య 36వ వర్ధంతిని ఆదివాసీ నాయక్‌పోడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రొడ్డ లక్ష్మి, మాజీ సర్పంచ్‌లు రొడ్డ రమేశ్, ఆడె జంగు, నాయక్‌పోడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, జాయింట్ సెక్రెటరీ తట్ల భీంరావ్, ఉపాధ్యాక్షుడు గంది రాజన్న, జిల్లా అధ్యక్షుడు పెద్ది భార్గవ్, మండల అధ్యక్షుడు బద్ది శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మేంద్రపు రాజన్న, ఉపాధ్యాక్షుడు భీమిని మహేందర్, కార్యదర్శి మంగ శ్రీకాంత్, రెడ్డి లక్ష్మణ్, ఉద్యోగ సంఘం నాయకులు రొడ్డ గోపాల్, బద్ది లక్ష్మణ్, బైరినేని భీమయ్య, నాయిడి మల్లేశ్, తుడుందెబ్బ నాయకులు కనక రాజు, సంద్ర భూమయ్య, ఆత్రం జంగు, బోగె పోశం తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- మంచిర్యాల అదనపు కలెక్టర్ రాహుల్

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 24: మాట్లాడుతూ రైతులు మిల్లర్లను, దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీ రాహుల్ సూచించారు. బుధవారం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపల్లి గ్రామంలో గల రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీశ్, డీఎంసీ రాజు, టీఎంసీ నాగరాజు, మెప్మా ఆర్‌పీలు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

- అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 24 : ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా గ్రామీణబివృద్ధిశాఖ ఆధికారి సురేందర్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి కూలీల సంఖ్య తగ్గడంపై వివరణ ఇవ్వాలని అన్నారు. పనులలో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఆధికారులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో అవగాహన సదస్సు

- గంజాయి, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి
- బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏసీపీ రవికుమార్

నమస్తే ఎఫెక్ట్

బెల్లంపల్లి, ఏప్రిల్ 24 : బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం వన్‌టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నమస్తే తెలంగాణ దినపత్రికలో 'గంజాయి మత్తులో యువత' అనే కథనానికి పోలీసులు స్పందించారు. గంజాయి, మత్తు పదార్థాలకి అలవాటు పడకుండా కౌన్సెలింగ్, అవగాహన సదస్సులు నిర్వహించడం లేదని ప్రముఖంగా ప్రచురించడంతో వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ఏసీపీ రవికుమార్ హాజరై మాట్లాడారు. గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలై విద్యార్థులు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి రవాణా, అక్రమంగా అమ్మకాలు సాగించినా పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. సమచారం అందించన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.